# రూల్స్

చాలామందికి పేర్లకి బుద్ ్లకి సంబంధం లేనట్లే. కొత్త ాప ర్నెంట్ కరుణాకర్‌రావుకి ఆ యన బుద్ధికి బొత్తిగా పొంతనలేదు. యు నకంటే ముందే ఆయన ఫుల్ డిటైల్స్ ఆఫీసుకి వచ్చి చేరాయి ంరి!

హిట్లరని, కర్కోటకుడని ముద్దుగా లుచు కుంటారు స్టాఫ్. అందుక్కారణం లేక ేదు. ఊ.. అంటే మెమోలు, ఆ... అంటే పని ్మంట్లు ఉద్యోగులకు బహుమతులుగా ఇచ్చి ఆనం స్తూం డటం వల్ల ఆ పేరు పర్మినెంట్‌గా స్థి ండిపో యింది.

కన్పిస్తే కాల్చివేత అన్నంత స్ట్రిక్టుగా, యం పదినుండీ, సాయంత్రం ఆరు వరకూ చ్‌బ్రేక్ అరగంట మినహా ఉద్యోగులు సీట్‌లో ం కదిల్తే ఒట్టు.

రెండేళ్ళుగా డైలీ సర్వీస్ చేస్తున్న కృష్ణమూర్తి ఏలినవారి ఉగ్రనరసిం హావతారం గురించి విని భయంతో గజగజా వణికిపోయాడు. కోపిష్టి కర్కోటకుడి వల్ల ఏ రోజు ఏ ముప్పు వాటిల్లనుందోనని గుండెని గుప్పెట్లో పెట్టుకుని బిక్కు-బిక్కు-మంటూ ఆఫీసుకి వెళ్తొస్తున్నాడు.

అసలా వూరికి ట్రాన్స్‌ఫర్ కాగానే ఫ్యామిలీని షిఫ్ట్ చేశాడు. మగ పిల్లలిద్దరూ డైలీ సర్వీస్ మొదలె ట్టారు. రోజూ జర్నీ చేయటం వల్ల అలసిపోయి, రాగానే స్నానం చేసి వేడిగా భోజనం చేయగానే గుర్రు పెట్టి నిద్రపోయేవారు. చదువుకాస్తా అటకెక్కింది. అలా కాదనుకుని వారిద్దర్ని అద్దెరూమ్‌లో వుంచి మెస్‌లో భోజనం ఎరేంజ్ చేశాడు. రెండు నెలలకే ఆ భోజనం సరిపడక ుకురి ద్దరూ తోటకూర కాడల్లా అయిపో యారు. వాళ్ళని చూసిన కృష్ణమూర్తి బావురుమ ్డు.

రూల్స్ రూల్స్ అనుకుని రూల్సు త ్కుండా పాటించే కృష్ణమూర్తి... ప్రభుత్వోద్యోగ ్డక్వా ర్టర్సులోనే వుండాలనే గవర్నమెంట్ రూ మొట్ట మొదటి సారిగా ఉల్లంఘించి, ఫ్యామిలీని ళ్ళీ షిఫ్ట్ చేశాడు. తనకి తనే తుగ్లక్ అన్పించాడ అంత తేలిగ్గా రూల్స్‌కి వ్యతిరేకంగా చేసే మ కాదు కృష్ణమూర్తి. తనకి హోటల్ భోజనం పడదు. టెక్నికల్ కోర్సులు చదివే కొడుకులిద్దరూ తప్పనిస రిగా అక్కడే చదవాలి. అందువల్ల తప్పని రి పరిస్థి తిలో తన రూల్సుని కొద్దిగా సడలి ుకుని, ఒకింత భయంగానే డైలీ సర్వీస్ మొదలెట్టాడు.

ఎప్పటిలానే ఆరు వరకు ఆఫీసులో వుండి ఉరుకులు పరుగుల మీద రైల్వే స్టేషన్‌కి చేరుకొని, జనరల్ బోగీ వెతుక్కొని కూర్చున్నాడు. సీట్ దొరికినందుకు ఆనందించే లోపే అదే కంపార్ట్‌మెం ట్‌లో దూరంగా కూర్చున్న కర్కోటకుడు కన్పిం చాడు. ఆయన్ని చూడగానే పై ప్రాణం పైనే పోయింది. ఇహ రోజూ ఆలస్యం అయినా నెక్స్ట్ ట్రైన్‌కి వెళ్ళాలనుకున్నాడు.

ఈయన ప్రతి ఫ్రైడే వంద కిలోమీటర్లు పైనే వున్న వూరెళ్ళి తన ఫ్యామిలీని చూసుకుని వస్తుం టాడట. మరి హెడ్‌క్వార్టర్స్ విడిచి వెళుతున్నాడు కదా! పర్మిషన్ తీసుకున్నాడా? అనుకున్నాడు. ఆ



అదంతా వాళ్ళ బాస్ చూసుకోవాలిగాని నాకెందు కొచ్చిన గోల అనుకున్నాడు మళ్ళీ.

అసలే భయస్థుడైన కృష్ణమూర్తి సోమవారం ఎటువంటి వార్త వినాల్సి వస్తుందోనని ఆందోళ నగా ఎదురు చూడసాగాడు. పదిరోజుల క్రితమే అలా పట్టుబడిన రామారావుకి మెమో ఇచ్చాడు. కృష్ణమూర్తి భయపడినట్టుగా ఏదీ జరగలేదు. అందుక్కారణం కృష్ణమూర్తి ఆయన్ని చూశాడు గాని ఆయన కృష్ణమూర్తిని చూడలేకపోవడం.

హమ్మయ్య గండం గడిచి పిండం బయట పడి నట్టు గొప్ప రిలీఫ్‌గా ఫీలయ్యాడు కృష్ణమూర్తి.

ఓరోజు వున్నట్టుండి ఆఫీసు వాతావరణంలో సందడి, ఉత్సాహం కన్పించింది. అందరికి స్వీట్లు పంచుతున్నారు. ''పుట్టినరోజు ఎవరిది? స్వీట్లు పంచుతున్నారు... చాలా హ్యాపీగా కూడా వున్నారు!'' తనూ స్వీటు తీసుకొని ప్రక్క సీటు రామారావుని అడిగాడు.

''పుట్టిన రోజు కాదు, పెళ్ళిరోజు అంతకంటే కాదు'' పక పకా నవ్వుతూ చెప్పాడు రామారావు.

''మరి స్వీట్లు ఎందుకట?''

''మనందరికి ఊ అన్నా, ఆ అన్నా పనిష్మెంట్లు ప్రసాదించే మన ఉమ్మడి మొగుడికి అదేనండీ... మన కర్కోటకుడికి ఆ పై అధికారి ప్రేమగా బహు మతి ఇచ్చాడట. ఎంత కాన్ఫిడెన్షియల్‌గా వుంచినా విషయం బయటికి రాక ఛస్తుందా? పై అధికారి నుండి పర్మిషన్ లేకుండా ఎవరూ హెడ్‌క్వార్టర్సు విడిచి వెళ్ళకూడదు కదా! మనందరికీ నీతిసూ త్రాలు, రూల్సు, వాడి బొంద, వాడి శ్రాద్ధం బోధించే దేవర వారు మర్చిపోయారో... తమ బోంట్ల ఆఫీసర్లకి వర్తించవు కాబోలు అనుకున్నా రేమో వరసనే రెండుసార్లు... వూరు విడిచి వెళుతూ పై అధికారి కంటబడ్డా డుట. అంతే చకచకా కాయితాలు కదిలాయి''

''రూల్సుని అందరం గౌరవిం చాలి, పాటించాలి నిజమే. కానీ అవ సరాలు అటువంటివి. మనకి మాత్రం సరదానా. నిద్రని త్యాగం చేసి, బళ్ళని పట్టుకొని వేళ్ళా డుతూ రావటం. కావాలనో, సర దాకో రూల్సుని అతిక్రమించం కదా? చేతిలో ఎంత పవరుంటే మాత్రం ముందూ వెనుకా చూడొద్దా. పాపం పుణ్యం వుండొద్దా? అందరం గవర్నమెంట్ సర్వెంట్స్‌మే'' ఏకధాటిగా తన అక్కసంతా వెళ్ళబోసుకున్నాడు రామారావు.

అదంతా విన్న తర్వాత కృష్ణ మూర్తికి రామారావు చెప్పింది నిజమేననిపిం చింది. తాడిని తన్నేవాడుంటే వాడి తలతన్నే వాడు మరొకడు. అలా అని ఒకరినొకరు తన్నుకుంటూ పోతే అర్థం వుందా? క్రింది ఉద్యోగుల ఇబ్బందులు కూడా అధికారులు గుర్తించి కాస్త చూసీ చూడ నట్టు పోతుండటం వల్ల ఇరువురిలో ఎవరికి నష్టం వాటిల్లదు. ఇవన్నీ అవగాహనవల్ల జరిగిపోవాల్సిన విషయాలు. దానివల్ల మనిషి మనగలుగుతాడు. లేకుంటే అన్ని పరిస్థితుల్లోనూ రూల్సు... రెగ్యులే షన్స్ అంటూ పోతే మానవత్వానికి అర్థం తెలీ కుండా పోవడమే కాక మనిషి రోబోలా మారిపోతా డనిపించింది.

-కె. విజయలక్ష్మి (బాపట్ల)